క్లుప్తంగా

విద్యుత్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: అల్విన్, బేగంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుందర్‌నగర్, మోడల్‌కాలనీ, శాంతిబాగ్, శివబాగ్, కేకే జోన్ హోటల్, శీష్ మహల్ థియేటర్, ప్లే గ్రౌండ్, దివ్యశక్తి లేన్, డీకే రోడ్డు, రోశయ్య నివాస ప్రాంతం, శివబాగ్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ ఉంటుందన్నారు.

మోండా మార్కెట్ సబ్ స్టేషన్ పరిధిలో..

రాంగోపాల్‌పేట్: మోండా మార్కెట్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఆదినారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గాంధీనగర్ పోలీస్ స్టేషన్, బోయిగూడ గార్డెన్, సున్నం బట్టి, రైల్వే క్వార్టర్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంతాలు. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ధర్మకాంట ఫీడర్ పరిధిలోని మానస నర్సింగ్ హోం, టెలిఫోన్ భవన్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన నాయకులు

లాలాపేట: ఇటీవల నూతనంగా నియమితులైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను గురువారం క్రిస్టియన్ మైనార్టీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీల సమస్యలను ఆయనకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అనీల్ థామస్, బి. యెహెజ్కెల్ పాల్గొన్నారు.

బల్కంపేట ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



సనత్‌నగర్: వైఎస్ఆర్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, తడక జగదీశ్వర్‌గుప్తా గురువారం బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న మూడు రాజధానుల కార్యక్రమం విజయవంతం కావాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లు రావాలని అమ్మవారికి మొక్కినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం

సనత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని బేగంపేట డివిజన్‌కు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలకు చేయూతనిచ్చే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు. ఇక్కడి సంక్షేమ పథకాలను మిగతా రాష్ట్రాలు కూడా అనుసరిస్తుండడం గర్వకారణమన్నారు. కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొన్నారు.

సంక్రాంతికి ఊరెళ్తే సమాచారం ఇవ్వాలి

బన్సీలాల్‌పేట్: సంక్రాంతి పండుగకు ఊర్లెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకుని వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రావు సూచించారు. గురువారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలని, ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ వాడాలన్నారు. ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని మొబైల్‌కు అనుసంధానం చేసుకోవాలన్నారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు కన్పిస్తే వెంటనే 87126 60140 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

పీజేఆర్ చిరస్మరణీయుడు

రసూల్‌పురా: కార్మిక సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి పి. జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) చిరస్మరణీయుడని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ అన్నారు. టీపీసీసీ మాజీ సభ్యులు డీబీ. దేవేందర్ ఆధ్వర్యంలో పీజేఆర్ జయంతి గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లు కిషన్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో పాటు పార్టీలకతీతంగా కార్యక్రమంలో పాల్గొన్న పీజేఆర్ శిష్యులతో కలిసి పూలమాలలు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొల్లు కిషన్ మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వ హయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పీజేఆర్ చేసిన ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. పీజేఆర్‌కు కంటోన్మెంట్ నియోజకవర్గ నాయకులతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. బాల్‌రాజ్, జమీల్, దేవేందర్, కృష్ణ, సత్తిరెడ్డి, మల్లికార్జున్, ముప్పిడి గోపాల్, వరద రాణి, అన్నానగర్ మురళి, వికాస్ ఏబెల్, సంకి రవీందర్, బొట్టు ప్రభాకర్, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత.. వివేకానంద

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం సనత్‌నగర్, సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో వివేకానంద చిత్రపటాలు, విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. ఆయా కూడళ్లోని వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ బృందం



వివేకానంద జయంతిలో పాల్గొన్న ఏసీపీ శంకర్‌రాజు, ఇన్‌స్పెక్టర్ నాగరాజు



వివేకానందుడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న శ్రీలత శోభన్‌రెడ్డి



వివేకానందుడి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న పద్మారావుగౌడ్.



విద్యార్థులకు స్టేషనరీ జేస్తున్న కార్తీకరెడ్డి, రామ్‌చందర్‌రావు



వివేకానంద జయంతిలో పాల్గొన్న జంపన ప్రతాప్



క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేసిన రాయల సేవాసమితి ప్రతినిధులు



రెండో వార్డులో..



చిత్రపటానికి నివాళి అర్పించిన మర్రి శశిధర్‌రెడ్డి



వివేకానందకు నివాళులర్పిస్తున్న గాంధీ వైద్యులు

‘కంటి వెలుగు’ను విజయవంతం చేయాలి



అధికారులతో చర్చిస్తున్న పద్మారావుగౌడ్

సికింద్రాబాద్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవతం చేసేందుకు జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని శాసన సభ డిప్యూటీ స్పీకర్ టీ.పద్మారావుగౌడ్ ఆదేశించారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కంటివెలుగు కార్యక్రమం నిర్వహణ తీరుతెన్నులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కంటివెలుగు కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు 9 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఇదే కార్యక్రమం ద్వారా సికింద్రాబాద్ ప్రాంతంలో 12 వేల మందికి పరీక్షలు నిర్వహించి 100 మందికి ఆపరేషన్లు చేయించినట్లు గుర్తు చేశారు. అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించుకున్న రోజే అద్దాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ టీ.దశరథ్, వైద్యాధికారులు సక్కుబాయి, డాక్టర్ రవీందర్‌గౌడ్, యూసీడీ ప్రాజెక్టు అధికారి టీ.శ్రీకాంత్, కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, కంది శైలజ, నాయకులు మోతె శోభన్‌రెడ్డి, తీగుళ్ల కిరణ్‌గౌడ్, లింగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్రాలివే..

అడ్డగుట్ట డివిజన్ బోయబస్తీ కమ్యూనిటీహాల్, బీజేఆర్ కమ్యూనిటీహాల్, తార్నాక డివిజన్ లాలాపేట జయశంకర్ స్టేడియం, నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్, మెట్టుగూడ డివిజన్ చింతబావి కమ్యూనిటీ హాల్, సీతాఫల్‌మండి డివిజన్ ఉప్పరిబస్తీ కమ్యూనిటీహాల్, మహ్మద్‌గూడ అర్బన్ హెల్త్ సెంటర్, కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి, బౌద్ధనగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీహాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పద్మారావుగౌడ్ తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం..

సికింద్రాబాద్: ఐదు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కార మార్గం చూపించామని పద్మారావుగౌడ్ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్‌లో గురువారం ఆయన రూ.35 లక్షల వ్యయంతో సీవరేజీ లైన్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరం 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న కాంపెల్లి శ్రీనివాస్

లాలాపేట: భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ సికింద్రాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కాంపెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లాలాపేట లేబర్ అడ్డా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నగరవ్యాప్తంగా లేబర్ అడ్డాల వద్ద తాగునీరు, టాయిలెట్, రూ.5 భోజనం వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానిక రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేసియా, లేబర్ గుర్తింపు కార్డు ఉండి 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రహమతుల్లా, మల్లేష్, గడ్డం వెంకటేష్, రవి నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.

లా డీన్ అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న నేహా అగ్రవాల్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో లా డీన్ అవార్డును న్యాయశాస్త్ర విద్యార్థిని నేహా అగ్రవాల్ అందుకున్నారు. గురువారం ఓయూ క్యాంపస్ న్యాయ కళాశాలలో జరిగిన జాతీయ ప్రతిభావంతుల దినోత్సవానికి కార్యక్రమానికి డీన్ ప్రొ.గాలి నోద్‌కుమార్ అధ్యక్షత వహించగా మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై అవార్డు అందచేసి మాట్లాడారు. ఎల్ఎల్‌బీలో బంగారు పతకం సాధించి ఎల్ఎల్ఎంలో మొదటి ర్యాంక్ సాధించిన నేహా అగ్రవాల్ లా డీన్ అవార్డుకు ఎంపికవ్వడం పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో లా హెడ్ ప్రొ.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ ప్రొ.రాధికయాదవ్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా రూ.13, నల్ల వంకాయ 28, పొడుగు వంకాయ 28, బెండకాయ 65, పచ్చిమిర్చి 43, బజ్జీమిర్చి 40, క్యాప్సికమ్ 50, పచ్చకాకర 45, పందిరిబీర 50, క్యాబేజీ 11, క్యారెట్ 18, దొండ 45, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 60, గోకర కాయ 60, కీర 28, దోసకాయ 35, బీట్‌రూట్ 18, ఉల్లిగడ్డ 20, ఆలుగడ్డ 21. ఈ ధరలు శుక్రవారం ఉదయం 9 గంటల వరకు ఉంటాయి.

విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ: మన దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వొద్దని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట విదేశీ విశ్వవిద్యాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. విదేశీ వర్సిటీల స్థాపనకు యూజీసీ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.దేశంలో పేద వర్గాలు చదివే వర్సిటీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రహమాన్, నరేష్, సత్య, ఉదయ్, కుమార్, రాజు, రాధాకృష్ణ, గోపాల్, మధు, అభిరామ్ పాల్గొన్నారు.

గ్యాస్ లీకై మంటలు.. ఐదుగురికి గాయాలు

సనత్‌నగర్: గ్యాస్ లీకై మంటలు వ్యాపించిన ఘటనలో ఐదుగురికి గాయాలైన సంఘటన ఫతేనగర్ శివశంకర్ కాలనీలోని చోటుచేసుకుంది. శివశంకర్ కాలనీలోని ఓ ఇంట్లో గ్యాస్ మంటలు ఎగిసిపడటంతో వెంకటేష్, ఉమ దంపతులు, వారి కుమారుడు నాగరాజుతో పాటు ఇండేన్ గ్యాస్ ఎంప్లాయ్ రాజశేఖర్, పక్కింట్లో ఉండే జ్యోతి స్వల్పంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న సనత్‌నగర్ ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

సికింద్రాబాద్: రైలు కింద పడి ఓ యువకుడు (17) ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. జీఆర్‌పీ పోలీసుల ప్రకారం ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన లంకేశ్ చౌహాన్ ఉపాధి కోసం నగరానికి వచ్చిన వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. చర్లపల్లి ప్రాంతంలో రైలుకింద తలపెట్టి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడు. గమనించి లోకోపైలట్ అప్రమత్తతతో తీవ్రగాయాలతో బయటపడిన లంకేశ్‌చౌహాన్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి..

ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతున్న ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా కొన్ని గంటలు చికిత్స పొంది మృతి చెందాడు.

మహిళా ఉద్యోగులతో అసభ్య ప్రవర్తన

వ్యక్తిపై కేసు నమోదు

సనత్‌నగర్: మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఓ వ్యక్తిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేటలోని ఎక్సీడ్ మేనేజ్‌మెంట్ సంస్థలో పనిచేస్తున్న మాదన్నపేటకు చెందిన అశ్వక్ అహ్మద్ (42) ఇటీవల తోటి మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. కొందరు మహిళలను రాత్రి తనతో డిన్నర్‌కు రావాలని, వ్యక్తిగతంగా కలవాలని బెదిరిస్తున్నాడు. బాధితులు సంస్థ డైరెక్టర్ తోట గౌతం దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నెల రోజుల్లో సమస్యలకు పరిష్కారం



కాలనీలో పర్యటిస్తున్న మంత్రి తలసాని

అమీర్‌పేట: అమీర్‌పేట డివిజన్ పార్కు ఎవెన్యూ కాలనీలో నెలకొన్న సమస్యలన్నిటిని నెల రోజుల్లో పరిష్కరిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.గురువారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలో ఉన్న మూడు పార్కులను అభివృద్ధి చేసి అందుబాటులోకి తేవాలని, ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేయాలని కోరగా నెల రోజుల్లో పార్కులను అభివృద్ధి చేయించి జిమ్ పరికరాలను ఏర్పాటు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.స్ట్రీట్ లైట్స్, సీసీ కెమెరాలు కావాలని కోరగా రెండు రోజుల్లో లైట్స్‌ను అమర్చాలని ఆదేశించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులుకు సూచించారు. రోడ్లపై చెత్తవేసే వారిపట్ల తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జోనల్ కమిషనర్ రవికిరణ్, ఇతర అధికారులు మోహన్‌రెడ్డి, హరి శంకర్, రమేష్ ఉన్నారు.

హెడ్‌పోస్టాఫీస్‌గా మార్చేందుకు కృషి చేస్తా..

సనత్‌నగర్: ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ఉన్న సనత్ నగర్ పోస్టాఫీస్‌ను హెడ్ పోస్టాఫీస్‌గా మార్చేందుకు కృషి చేస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సనత్‌నగర్ పోస్టాఫీస్ ఉద్యోగులు గురువారం మంత్రిని కలిసి పలు సమస్యలు విన్నవించారు. సనత్‌నగర్ పోస్టాఫీస్‌గా హెడ్ పోస్టాఫీస్‌గా మార్చాలని, మంచినీటి కనెక్షన్ కూడా ఇప్పించాలన్నారు. పోస్టాఫీస్ ఉద్యోగి చంద్రశేఖర్ జాతీయ స్థాయిలో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ తరుపున 74 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించగా మంత్రి ఆయనను అభినందించారు. మంత్రిని కలిసిన వారిలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఉద్యోగులు సత్యేంద్ర కృష్ణ, వెంకటేష్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసరాలపై జీఎస్టీ వేసి ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్రం



కేక్ కట్ చేస్తున్న ప్రభాకర్

సనత్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం నిత్యావసర సరుకులపై కూడా జీఎస్టీ వేసి ప్రజల నడ్డివిరుస్తోందని పీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు, మాజీ సీఎల్పీ నేత దిగంగత పి.జనార్దన్‌రెడ్డి జయంతి కార్యక్రమాన్ని సనత్‌నగర్ బస్టాండ్‌లో నిర్వహించారు. సీనియర్ నేత ఎలీషా రాపోలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి శీలం ప్రభాకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కుల, మతాలకతీతంగా అందరూ ఐక్యంగా ఉండేవారని బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఆ పార్టీ నేతలు రెచ్చగొట్టే ధోరణి వ్యవహరిస్తూ మతాల మధ్య చిచ్చురేపే ప్రక్రియను చేపట్టారన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగివేసారిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ గుప్తా, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, రమణమూర్తి, మోసిన్, అలీ, సతీష్, ప్రతాప్, కిరణ్ పాల్గొన్నారు.

నూతన జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ నాయకులు

అడ్డగుట్ట: నూతన జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేయడం కోసం రైల్వే ఉద్యోగులు, కార్మికులు ఉద్యమించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి దాసరి భుజంగరావు పిలుపునిచ్చారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్, ఎస్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య ఆదేశానుసారం గురువారం సికింద్రాబాద్‌లోని సంచాలన్ భవన్ నుంచి రైల్ నిలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైల్వేలో కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2004, జనవరి 1 నుంచి రైల్వేలో ఉద్యోగం పొందారో వారందరికీ కొత్త పెన్షన్ పద్ధతి కింద పరిగణిస్తున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాక వారి పీఎఫ్ రికవరీ సొత్తును పీఎఫ్ ఆర్‌డీఏ ద్వారా షేర్ మార్కెట్‌లలో పెట్టుబడి పెడుతున్న ఈ ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో చౌదరి, భరణి భాను, రుద్రారెడ్డి, రవూఫ్ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’పై ప్రచారం నిర్వహించాలి



సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయన్న

రసూల్‌పురా: ఈనెల 18 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంపై మారేడుపల్లి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే సాయన్న గురువారం వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమంపై ప్రతి వార్డు పరిధిలో ముందుగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని పార్టీ నేతలు సైతం బస్తీల, కాలనీల్లో సమాచారం అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు. మొదటి విడత కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతమైందని, రెండో విడత కూడా విజయవంతం చేయాలని సాయన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెవరేజేస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజకుమారి, కంటోన్మెంట్ బోర్డు ఆఫీస్ సూపరింటెండెంట్ అక్బర్ అలీ, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు ప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, లోకనాథం పాల్గొన్నారు.

అదిరేటి డ్రెస్సుమేమెస్తే..





ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులను ధరించి బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్ కళాశాల ఫ్యాకల్టీ, విద్యార్థులు ర్యాంప్ వాక్ చేశారు. అదిరేటి డ్రెస్సులతో వయ్యారాలు ఒలకబోస్తూ క్యాట్ వాక్‌తో కేక పుట్టించారు. ‘ఇంద్ర ధనుష్’ పేరిట జరిగిన ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్‌పై అదరగొట్టారు.

– సనత్‌నగర్

రిస్క్ చేసి.. కపోతాన్ని కాపాడి!



సనత్‌నగర్: మాంజాకు చిక్కుకున్న పావురాన్ని సనత్‌నగర్ ఫైర్ సిబ్బంది కాపాడారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ సమీపంలోని ఓ చెట్టుపై వాలిన పావురానికి మాంజా చుట్టుకోవడంతో విలవిలాడుతుండగా గమనించి స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. అధికారి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ద్వారా పావురాన్ని కాపాడారు.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO 1157 OF 2015

Between:-
M/s ICICI BANK LIMITED ... Plaintiff
And
SIMON ANTHONY DSOUZA ... Defendant

To,
SIMON ANTHONY DSOUZA, S/o L.M.Dsouza, Age: 35 yrs, R/o Rail Enclave, Plot no 56, First Floor, Opp AWHO Sector C, Sec'bad-500009.

Take Notice that the above suit is filed against you for recovery of money. Take notice that the matter is posted on **20-01-2023** for your appearance. You are hereby informed to appear in the Court at 10:30AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(By order of the Court)
C. V. Srinath, Advocate
Office No 403 & 404 LEGEND COMMERCIAL COMPLEX, BARKATPURA, HYDE-27.